# మంత్రిని కలిసిన నూతనంగా ఎంపికైన ఇన్స్పెక్టర్లు :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బాయిలర్ డిపార్టుమెంటులో మొట్టమొదటి సారిగా డైరెక్ట్ రిక్రూట్ మెంట్  పద్దతిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎంపికైన ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ రాష్ట్ర హోం మరియు కార్మిక శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డిని సచివాలయంలోని తన కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంపికైన ఎ.నరేష్ కుమార్, బి.హిమ బిందు, టి. సరిత లను మంత్రి అభినందించారు. అదేవిధంగా చక్కగా పనిచేసి మంచి పేరు తీసుకురావాలని మంత్రి సూచించారు విజయ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాస రావు తదితరులు  సమావేశంలో పాల్గొన్నారు.